


## తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు: సీఎం జగన్

శ్రీ ప్లవ నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రజలందరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రపంచానికి కరోనా పీడ శాశ్వతంగా విరగడ కావాలి. ప్రతి ఒక్కరూ ఈ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాల”ని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.



# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU






పాఠకులకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు

ఉగాది శుభాకాంక్షలు

హుస్సేన్ ఖాన్, రాజధాని వార్తలు 9440662699



9440662699 www.rajadhanivartalu.com rajadhanivartalu.com rajadhaniv Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2015/66622 స్థాపితం:2015

అమరావతి (Amaravati) సంపుటి (Vol):6 సంచిక (Issue):21 పేజీలు (Pages):4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వారపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Weekly) వెల(Rate):రూ.2.00 సోమవారం12-ఆదివారం18,ఏప్రిల్ 2021


# గ్రామ, వార్డు వలంటీర్లకు సీఎం జగన్-సెల్యూట్







- **వలంటీర్లకు ఉగాది విశిష్ట సేవా పురస్కారాలు ప్రదానం చేసిన సీఎం**

**రాజధాని వార్తలు డెస్క్,** కృష్ణా జిల్లా: సంక్షేమ కార్యక్రమాలు, వివిధ పథకాలను ఇంటి గడప వద్దే ప్రజలకు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్న వలంటీర్ల సేవలకు గుర్తింపుగా ఉగాది పండుగను పురస్కరించుకుని వారికి సత్కారం, అవార్డుల ప్రదానోత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. కృష్ణా జిల్లా పెనమలూరు అసెంబ్లీ నియోజకవర్గం పోరంకిలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సోమవారం(12/04) ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. వలంటీర్లకు ఉగాది విశిష్ట సేవా పురస్కారాలను సీఎం వైఎస్ జగన్ ప్రదానం చేశారు.

ఈ సందర్భంగా ఆయన గ్రామ, వార్డు వలంటీర్లందరికీ అభినందనలు తెలిపారు. పరిపాలన అంతా గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా జరుగుతోందని.. లంచం ఆశించకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్నారని ప్రశంసించారు. “ప్రతి సంక్షేమ పథకాన్ని ఇంటి వద్దకే చేరుస్తూ మన్ననలు పొందుతున్నారు. రూపాయి లంచం లేకుండా పెన్షన్ అందిస్తున్న మీరు గొప్ప సైనికులు. పేదల బాధలు తెలుసుకున్న మీరు గొప్ప మనస్సున్నవారు. ఒక వ్యవస్థలో వివక్ష లేకుండా వాలంటీర్లు పని చేస్తున్నారు. కుటుంబంలో ఒక వ్యక్తిలా నేడు వాలంటీర్ భావిస్తున్నారు. ఇలాంటి వ్యవస్థపై కూడా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. మీరు క్రమశిక్షణతో ఉండి. ఇలాంటి విమర్శలు పట్టించుకోవద్దు. పండ్లు ఉన్న చెట్టుపైనే రాళ్లు వేస్తారు.. వారి పాపానికి వారే బాధ్యులు. ధర్మాన్ని నెరవేర్చాలని కోరుతున్నా. మానవ సేవే మాధవ సేవ.. అని గుర్తుంచుకోండి. భవిష్యత్తులో కూడా మరింత సేవ అందించాలని కోరుతున్నానని” సీఎం జగన్ అన్నారు.

సేవా దృక్పథం పనిచేస్తున్న వాలంటీర్లకు అవార్డులు అందజేస్తున్నాం. అత్యుత్తమ సేవలను వాలంటీర్లు అందిస్తున్నారు. సేవా మిత్ర అవార్డుకు రూ.10 వేలు, సేవా రత్న అవార్డుకు రూ.20 వేలు, సేవా వజ్ర అవార్డుకు రూ.30 వేలతో వాలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్నామని సీఎం వైఎస్ జగన్ తెలిపారు. ఈ పురస్కారాలకు ప్రభుత్వం 240 కోట్లు ఖర్చు చేస్తోందని సీఎం పేర్కొన్నారు. ఈ పురస్కారాలను ప్రతి సంవత్సరం అందిస్తామని వెల్లడించారు. ప్రతి జిల్లాలో రోజుకొక నియోజకవర్గంలో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు భాగస్వాములు కావాలని సీఎం వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

- **సీఎం వైయస్ జగన్ సైన్యానికి అభినందనలు**
- **వైయస్ఆర్ ఒక అడుగు వేస్తే..సీఎం వైయస్ జగన్ రెండు అడుగులు వేస్తున్నారు**
- **సీఎం వైయస్ జగన్ పాలన చూసి దేశం మొత్తం గర్వపడుతోంది**
- **సీఎం వైయస్ జగన్ పథకాలను మిగతా రాష్ట్రాలు కాపీ కొడుతున్నాం**


మిగతా 2లో






తెలుగు రాష్ట్రాల ప్రజలకు శ్రీ ప్లవ నామ సంవత్సర ఉగాది శుభాశీస్సులు- విశాఖ శ్రీ శారదాపీఠం


## శుభల మాసం పవిత్ర రంజాన్...

- కఠోర ఉపవాస దీక్షలు...ఆధ్యాత్మిక జీవన సుగంధం..చెడు నుండి మంచి కి మార్గదర్శనం...
- ఈ నెల 14 నుండి రంజాన్ ఆరంభం..

పవిత్ర రంజాన్ మాసం ఈ నెల 13 నుండి ఆరంభం కానుంది. మానవాళి హితాన్ని ఆకాంక్షించే సందర్భమే పండుగ. రంజాన్ సైతం ఈ విషయాన్నే స్పష్టం చేస్తోంది. ఇస్లామీయ కేలండర్లో 9వ మాసం 'రంజాన్'. ఈ మాసంలోనే 'దివ్య ఖురాన్' అవిర్భవించింది. క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే ' రంజాన్ మాసం'. ఈ పావన సమయంలో భక్తితో ఉపవాసం చేసిన వారి అన్ని తప్పులూ మన్నించబడతాయనీ, వీరంతా 'రయ్యాన్' అనే ప్రత్యేక ద్వారం గుండా స్వర్గ ప్రవేశం చేస్తారనీ పవిత్ర ఖురాన్ చెబుతోంది.

**ఉపవాస విధి:** ఖురాన్ ప్రకారం రంజాన్ నెలలో విధిగా అచరించవలసిన నియమం ఉపవాసవ్రతం . ఈ మాసమంతా తెల్లవారుజామున భోజనం(సహర్) చేసి, రోజంతా ఉపవాసం ఉండి, సూర్యాస్తమయం తర్వాత దీక్షను విరమించి భోజనం (ఇఫ్తార్ ) చేస్తారు. ఉపవాసదీక్ష చేసేవారు అబద్ధం ఆడకుండా, పరనిందకు పాల్పడకుండా గడపడంతో పాటూ, శారీరక, మానసిక వాంఛలకు దూరంగా, నిగ్రహంతో వుంటూ ఆసాంతం దైవచింతనతో గడుపుతూ వుంటారు. వయోజనులైన స్త్రీపురుషులందరికీ విధిగా నిర్ణయించబడిన ఉపవాస దీక్ష విషయంలో వృద్ధులు, పిల్లలు, వ్యాధిగ్రస్తులు, ప్రయాణంలో వున్నవారికి మినహాయింపు ఉంది. ఉపవాస దీక్ష మూలంగా అల్లాహ్ పట్ల విశ్వాసం ద్విగుణీకృతం అవుతుంది. పరలోక భీతి, సహనం పెంపొందడం, దుర్వ్యసనాల నుంచి విముక్తి , దీనులపై జాలి కలగడం మనుషులంతా ఒక్కటనే భావన పెంపొందడం అంతర్గతంగా ఇమిడి ఉంది.ఆహారం పట్ల వ్యామోహం తగ్గడం.తద్వారా జీర్ణశక్తి మెరుగుపడుట వంటి ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయి.


Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu

Call us: 94406 62699






Andhra Pradesh State Govt. Employees Mutually Aided Cooperative House Building Society Ltd.

Regd No.AMC/KNA/DCO/2016/122

VIJAYAWADA




# రాజధాని వార్తలు

కలం

## రాజధాని అమరావతి రైతు కూలీల దుస్థితి

రాజధాని గా అమరావతిని ప్రకటించటంతో అమరావతి లోని రైతు కూలీల పరిస్థితి అగమ్య గోచరమైందని చెప్పటంలో సంకోచమేమి లేదు. అందరికీ తెలిసిందే. అప్పటి ప్రభుత్వం దాదాపు 2 లక్షల మంది రైతు కూలీలు ఉంటారని అంచనా వేసింది. భూములు ప్రభుత్వం రాజధాని కొరకు తీసుకోవటంతో కూలీలకు పొలం పనులు లేకుండా పోయాయి. స్థానికంగా నివసముంటున్న రైతు కూలీలకు నెలవారీ పెన్షన్ ను అప్పటి ప్రభుత్వం ఇస్తామంది.

రాజధాని 29 గ్రామాలలో స్థిర నివాసముంటున్న ఉంటున్న వారి జాబితాను తయారు చేసింది. అందులో కూడా ఎన్నో సిఫార్సు ఉన్న వాళ్ళకే ఇచ్చినట్లు అనేక ఆరోపణలు వచ్చాయి. తుదకు ఒక్కో కుటుంబానికి రూ. 2500 నెలకు ఇస్తున్నారు. అవి ఏట్టిపరిస్థితులలోను చాలవని కూలీల వాదన. వారి వాదన నిజమే. కొన్ని కుటుంబాలు సుదూర ప్రాంతాలకెళ్లి పొలం పనులు చేసుకుంటున్నారు. మరికొందరిదేమో ఆలా చేయలేని నిస్సహాయ స్థితి. పలు మార్లు అప్పటి ప్రభుత్వానికి విన్నవించుకున్నా ఆలంబన కలుగలేదు.

ఇక ఇప్పటి ప్రభుత్వం రాజధాని అమరావతి పరిధి లోని రైతు కూలీలకు నెలకు రూ . 5000.00 ఇస్తామంది. అది ఏప్పటినుంచి అమలు చేస్తారో స్పష్టత ఇస్తే బావుంటుంది. అలాగే పెన్షన్ ఇవ్వటంలో జాప్యముండరాదు. అలాగే ప్రతి గ్రామంలోను అర్హులైన రైతు కూలీలు ఇంకా ఉన్నారు. మరోసారి రైతు కూలీల జాబితాను తయారు చేసి అర్హులైన వారందరికీ నెల వారీ పెన్షన్ ఇవ్వాలని , అలాగే స్థానికంగా ఉన్న ఈ రైతు కూలీలకు ఏమైనా పని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. స్థానికంగా ఉన్నటువంటి కొన్ని సంస్థల లో ప్రభుత్వం చొరవ తీసుకుని రైతు కూలీలకు పని అవకాశాలను కల్పించాలని ఈ 29 గ్రామాలలోని రైతు కూలీలు కోరుకుంటున్నారు.

రాజధాని అమరావతి గ్రామాలలో ఒకప్పటి తోటలు , చెట్లు పంటలు లేకపోవటంతో పర్యావరణం విధ్వంసం కాక పోయినప్పటికీ ధ్వంసం అయిందనే చెప్పాలి. చెట్లు లేవు. చెరువులు పూడ్చేసారు. కాలువలు లేవు. భూమి నైసర్గిక రూపం మారింది. వాతావరణం లో మార్పులొచ్చాయి. రాజధాని రాక మునుపు కంటే ఇప్పుడు వేసవి లో విపరీతమైన ఎండ ఉంటోంది. ప్రభుత్వం ఈ 29 గ్రామాల పరిధిలో కొన్ని లక్షలలో కాకపోయినప్పటికీ వేలలో మొక్కల ను నాటిస్తే కొంతవరకైనా పర్యావరణాన్ని రక్షించిన వారౌతారు. కొంతవరకైనా వేసవి కాలంలో ఉపశమనం లభిస్తుంది. ఈ మొక్కలను నాటించి, వాటిని జాగ్రత్తగా పెంచి, పోషించే పనులను, ఆ కార్యక్రమాన్ని రైతు కూలీలకు అప్పగిస్తే వారికి పని కల్పించినట్లవుతుంది. రైతు కూలీలకు కొంత ఆదాయం సమకూరుతుంది. ప్రభుత్వం ఆ దిశగా ముందడుగు వేస్తుందని ఆశిద్దాం !



P.Hussain Khan, M.Sc. NRI Returned
Editor & Publisher - Rajadhani Vartalu
Founder : Vastitude Media Pvt. Ltd.
facebook.com/rajadhanivartaludaily
youtube.com/rajadhanivartalu
rajadhanivartalu.com
rajadhanivartalu@gmail.com
Ph: 9440662699

# అందరివాడు అంబేద్కర్

(ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా)

సమసమాజం కోసం అహరహం పోరాడి, సనాతన ధర్మంకాదు సమాన ధర్మం కావాలని నినదించిన మహామేధావి డాక్టర్. అంబేద్కర్. మానవులందరికీ సమాన హక్కులుండాలని భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను ప్రవేశపెట్టారు. అయితే చాలా మంది ఆయన దళితులకు రిజర్వేషన్లు కల్పించి వారి కోసం మాత్రమే పోరాడారని అపోహపడుతుంటారు. కాని అది నిజం కాదు. ఆయన సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని కోరే రాజ్యాంగ రచన చేశారు. అయితే ఓట్లకోసం వివిధ ప్రభుత్వాలు, పార్టీల నాయకులు ఆయన జయంతి, వర్థంతి రోజుల్లో మాత్రమే ఎస్సీ, ఎస్టీలకు వరాలు కురిపించి ప్రజల్లో ఈ విధమైన భావన కలిగించారు.

ఇందిరాగాంధీ ప్రధానిగా ఉండగా, కేరళలోని ప్రఖ్యాత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్లారు. అర్చకులంతా మూకుమ్మడిగా అక్కడికి వచ్చి తాడు అడ్డుగా పట్టుకున్నారు. ప్రధాని కదా ప్రత్యేకంగా ఆహ్వానించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని ఆమె అనుకున్నారు. అయితే అలా జరగలేదు. వితంతువులకు ఆలయం ప్రవేశంలేదని ఆమెను వారు అడ్డుకున్నారు. అదీ.. మనుధర్మశాస్త్రం. ఇలాంటి అనుభవమే ఆమెకు ఒడిశాలోని ప్రఖ్యాత జగన్నాథ ఆలయంలో జరిగింది. దీనివల్ల తెలిసేదేమంటే ఆమె ప్రసిద్ధ కాశ్మీరు బ్రాహ్మణ కుంటుంబంలో మోతీలాల్ నెహ్రూ మనుమరాలిగా పుట్టినా, ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ కుమార్తె అయినా అంబేద్కర్ రాజ్యాంగం లేకపోతే ఆమె ప్రధాని అయ్యేవారు కాదు.. ఎందుకంటే మనుధర్మ శాస్త్రం ప్రకారం స్త్రీలకు స్వాతంత్ర్యం, పరిపాలనా హక్కులేదు. మనువు చెప్పిన దాని ప్రకారం విష్ణుమూర్తి ముఖం నుంచి బ్రాహ్మణుడు, భుజానుంచి క్షత్రియుడు, తొడల నుంచి వైశ్యులు, పాదాల నుంచి శూద్రులు పుట్టారు. ఈ ఫార్ములానే అధికార బీజేపీ మళ్లీ అమలు లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తోంది. దీనిప్రకారం **శూద్రులకు, నిమ్నవర్గాలకు చదువు నిషేధం. పాలనా అధికారాలు లేవు. చదువు ఉండదు కాబట్టి ఉద్యోగాలు ఉండవు. దీంతో పై వర్గాలకు సేవ చేసుకుంటూ బానిస బ్రతుకులు బ్రతకాలి.** వాస్తవానికి అంబేద్కర్ అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ రాజ్యాంగం రాయకపోయినట్లయితే నరేంద్రమోడీ కూడా ప్రధాని అయ్యేవారుకాదు.. కులా ఆచారం ప్రకారం నూనె అమ్ముకుంటూ బ్రతికేవారు. మనరాష్ట్రాన్ని చూస్తే స్వాతంత్ర్యానంతరం రెండే కులాలు ఇప్పటికీ పాలన చేస్తున్నాయి. ఈ రెండు కులాలు శూద్రకులాలే అన్నది గుర్తించాల్సిన అంశం. వీరంతా అంబేద్కర్‌కు రుణపడి ఉన్నవారే..అంబేద్కర్ జనాభాలో సగం ఉన్న మహిళలకు,కార్మికులకు ఇంకా ఈ దేశంలో ఏవర్గానికైనా సమాన ప్రాతిపదికన అవకాశాలుండే విధంగా సమన్యాయం చేశారు.అయితే ఒక కులానికి అతని సేవలు పరిమితమయ్యాయని భావించడం ఆయా వర్గాల ప్రాంతాల్లో మాత్రమే ఆయన విగ్రహాలు నెలకొల్పాలని వెలివేయడం మూర్ఖత్వాన్ని వెళ్లగ్రక్కటమే అవుతుంది. సమాజం ఇలా మారడం వెనుక ప్రభుత్వాల కుయుక్తులు కూడా ఉన్నాయి. అంబేద్కర్ జయంతి,వర్థంతికి మాత్రమే ప్రభుత్వాలకు దళితులు గుర్తుకు వస్తారు. వాళ్లకు అది చేస్తాం ఇది చేస్తాం అని కల్లబొల్లి కబుర్లు చెబుతూ బడ్జెట్‌లో అంతకేటాయించాం అంటుంటారు. వాస్తవానికి అవన్నీ దారిమళ్లుతాయి. ప్రభుత్వాలు చిత్తశుద్దితో ఆయా వర్గాలు రిజర్వేషన్లు, కేటాయింపులు ఖర్చుచేస్తే 70 ఏళ్ల స్వాతంత్ర్యం తరువాత ఆర్థిక, సామాజిక అసమానతలు ఇంతగా ఉండేవి కావు. ప్రస్తుత నయా ప్రభుత్వాలు జాతీయ సంపద అంతా బడా కార్పొరేట్ల చేతుల్లో పెట్టడానికి తహతహ లాడుతున్నాయన్న విషయం తెలిసిందే.

### ప్రకటనల ఆర్భాటం

కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు దళితుల పట్ల వాగ్దానాలకే పరిమితం అవుతూ ఆధిపత్య వర్గాలకు దోచిపెడుతుంటారు. నిమ్నవర్గాలకు కేటాయించిన బ్యాంకు రుణాలను చాలా మంది ప్రజాప్రతినిధులు ఆయా వర్గాల ప్రజల పేరుతో వారికి తెలియకుండానే రుణాలు పొంది, పరిశ్రమలు, ట్రావెల్ సంస్థలు నడుపుతున్నారన్న కథనాలు ఉన్నాయి. బడ్జెట్‌ను దారి మళ్లిచడం ఈ మధ్యకాలంలో మామూలయిపోయింది. నడిచేది ప్రజాస్వామ్య ప్రభుత్వాలే అయినప్పటికీ లబ్ధి పొందుతోంది మాత్రం నాయకులే.

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డాక దళితులు, మైనార్టీల పట్ల వివక్ష, దాడులు పెచ్చరిల్లాయి. భద్రత కరువైంది. ఇది ప్రపంచవ్యాప్తంగా తెలిసిన నిజం. అయనా ఎస్సీ,ఎస్టీ చట్టాలను నీరుకారుస్తున్నారు. మార్చి 20న ఎస్సీ, ఎస్టీ చట్టాలను సడలిస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై దళితులు శాంతియుతంగా భారత్ బంద్ చేపడితే హిందూ మతోన్మాది రాజాసింగ్ చౌహాన్ తుపాకీతో



ఆరుగురిని కాల్చిచంపడం సీసీ కెమేరాలు బహిర్గతం చేశాయి. అయినప్పటికీ కేంద్ర ప్రభుత్వం, అత్యున్నత న్యాయస్థానం ఇంకా ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ బిల్లు దుర్వినియోగం అవుతోందని చెప్పడం ఎంతవరకు సబబు ? రాజస్థాన్‌లో 5 వేల మంది రాజస్థాన్‌లోని మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే భరోసి లాల్ జవేద్, సిట్టింగ్ ఎమ్మెల్యే రాజ్‌కుమార్ జాతవ్ ఇళ్లను తగలబెట్టారు. ఎమ్మెల్యేల ఇంటికే భద్రత లేనప్పుడు సామాన్య దళితుల సంగతేంటని ప్రశ్నించినా ప్రభుత్వం నోరు విప్పడం లేదు. 2018 జనవరి 1న కోరేగావ్‌లో శాంతియుతంగా జరుపుతున్న దళితుల పండుగలో హింసను ప్రేరేపించిన వ్యక్తిని ఇంకా అరెస్టు చేయనేలేదు. ఇలా దేశవ్యాప్తంగా చూస్తే ఎన్నో దౌర్జన్య కాండలు, హత్యలు, దళిత మహిళలపై అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. వాటిని కనీసం నమోదు చేసేవారు కూడా ఉండరు, చాలా చోట్ల బాధితులనే నిందితులుగా, దోషులుగా నిలబెడుతున్నారు. వీటిని నిలువరించాల్సిన ప్రభుత్వాలు ధనవంతులు, భూస్వాములు, పారిశ్రామిక వేత్తల పక్కన నిలబడి దేశంలో 80శాతం ప్రజలను అణగదొక్కటమే కాకుండా నిమ్నవర్గాలు చట్టాలను దుర్వినియోగం చేస్తున్నారని బొంకుతున్నాయి. రెండు, మూడుశాతం ఉన్న ప్రజలు దశాబ్దాల తరబడి ప్రజల్లో కులమత ప్రాంతీయ బేధాలు సృష్టించి తమ పదవులను కాపాడుకుంటున్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో కూడా రాష్ట్రంలో అధికస్థాయిలోనే దళితులపై దౌర్జన్యకాండలు చెలరేగాయి. ఇంతవరకూ వాటిపై సరైన నివేదికకాని, కేసుల నమోదు కాని జరగలేదు సరికదా ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నిమ్నవర్గాల ఆందోళల అణిచివేతకు పాల్పడింది. పెదగొట్టిపాడు,నక్కల దిన్నె, జెర్రిపోతుల పాడు, దేవరపల్లి, గరగపర్రులు అందుకు తాజా ఉదాహరణలుగా నిలుస్తాయి.

అంబేద్కర్‌కు మేమిచ్చిన గౌరవమర్యాదలు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని చెబుతున్న ప్రధాని మోడీ హయాంలోనే ఉనాతో సహ అనేక ఉదంతాలు జరిగాయని గుర్తుంచుకోవాలి. చనిపోయిన ఆవు చర్మాన్ని ఒలిచిన దళిత యువకులపై అగ్రవర్ణాలు జరిపిన దాష్టికాన్ని పత్రికలు, సోషల్ మీడియాలో వైరల్ అయిన విషయం తెలిసిందే. 2018 మొదటిలో కేంద్రంలోని అన్నిసంస్థల్లో ఐదేళ్లుగా ఖాళీగా ఎస్సీ,ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను వెల్లడించాలని కేంద్రం నోటిఫికేషన్లు జారీ చేస్తూ **ఐదేళ్లకు మించి ఖాళీగా ఉన్న బ్యాక్‌లాక్ పోస్టులను రద్దు చేస్తూ, వాటిని ఓపెన్ కేటగిరిలో భర్తీ చేయాలని ఆదేశించింది.** దీంతో వేలాది ఉద్యోగాలు దళితులకు అందకుండా పోయాయి. 2008 నాటికి 25,522 బ్యాక్‌లాగ్ పోస్టులు ఉండగా, బీసీలకు 11,797 ఉద్యోగాలు ఉన్నాయి. హోంశాఖలో 3,393, రెవెన్యూలో 2,988, ఆర్థికశాఖలో 1,425, రక్షణశాఖలో 1,268 పోస్టులను భర్తీ చేయకుండా కేంద్రం తొక్కిపట్టి ఉంచింది. 2012 నాటికే బ్యాక్‌లాగ్‌పోస్టుల్లో 74 శాతం భర్తీ చేయాలని లక్ష్యం చేసుకొని 64 శాతం ఉద్యోగాలు కల్పించారు.

**సాక్షాత్తూ ప్రధాని మోడీని గుజరాత్ అల్లర్లవిషయంపై విలేకరులు ప్రస్తావించగా, కుక్కపిల్లలు కారు కిందపడితే బాధగానే ఉంటుందన్నారు. ఇది దేనికి సంకేతం...? సాటి మనిష్యులను కుక్కపిల్లలతో పోల్చడం సరైదేనా ?**

**మన మాజీ ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎవరైనా ఎస్సీఎస్టీ కులాల్లో పుట్టాలని కోరుకుంటారా ? అని అన్నారు. గతంలో మరో మంత్రి ఎస్సీ, ఎస్టీలు చదువుకోరు, శుభ్రంగా ఉండరు అని తీసివేతగా మాట్లాడారు. మహారాష్ట్రకు చెందిన బీజేపీ ఎమ్మెల్యే రవీంద్ర చవాన్ దళితులను పందులతో పోల్చారు. వీరంతా ప్రజాప్రతినిధులు .. అసలు ప్రజల పట్ల సమాన భావనే లేని ముఖ్యమంత్రులు, మంత్రులు ఉండటం మన దౌర్భాగ్యం. వారికి మనసొమ్ములతో భోగభాగ్యాలు కల్పిస్తున్నాం...వీరిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన కోర్టులు ఎస్సీ, ఎస్టీ దుర్వినియోగం అవుతోందని బాధపడిపోవడం కొసమెరుపు.**

ఏది ఏమైనా అణగారిన వర్గాలపై ఉక్కుపాదం మోపాలని చూస్తే..ప్రజలు, ప్రజాసంఘాలు, మేథావులు తిరుగబడతారు.. తిరుగుబాటు.. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తుంది... శాంతి భద్రతలు లేని ఏ రాష్ట్రం, ఏ దేశం అభివృద్ధి చెందదు...

**- రాజధాని వార్తలు**

# గ్రామ, వార్డు వలంటీర్లకు సీఎం జగన్-సెల్యూట్

1వ పేజీ తరువాయి

ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సైన్యం వాలంటీర్ల సేవలను చూసి ప్రతిపక్ష నేత చంద్రబాబు కుళ్లుకుంటున్నారని మంత్రి పేర్నినాని పేర్కొన్నారు. మాట తప్పకుండా ప్రజలకు సీఎం వైయస్ జగన్ సేవ చేస్తున్నారని తెలిపారు. జగనన్న సైన్యానికి మంత్రి శుభాభినందనలు తెలిపారు. సోమవారం పోరంకిలో ఏర్పాటు చేసిన



వాలంటీర్ల సత్కార కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు.

వైయస్ జగన్ సీఎం అయిన కొత్తలో ఈ వ్యవస్థను ఏర్పాటు చేస్తామంటే..40 ఏళ్ల ఇండస్ట్రీ ఏమన్నాడు. పేదల పట్ల, సమాజం పట్ల అంకిత భావం కలిగిన 2.40 లక్షల మంది జగనన్న సైన్యం గురించి చంద్రబాబు ఏమన్నారంటే..బ్యాగులు మోసేవారు అన్నారు. కానీ ఈ జగనన్న సైన్యం చేసే పనిని చూసి 40 ఏళ్ల అనుభవం ఉన్న వ్యక్తి కుళ్లి కుళ్లి ఏడుస్తున్నారు. దేశంలోనే అతిపెద్ద సంఖ్యలో పింఛన్లు పంపిణీ చేసే సర్వర్లు కూడా ఈ రోజు యాంగ్ అవుతోంది. జగనన్న సైన్యం కాబట్టే ఎత్తుకు పైఎత్తు వేస్తూ తెల్లవారకముందే..కోడి కూయకముందే పింఛన్ల పంపిణీ చేసి 90 శాతం మందికి 9 గంటలలోపే పంపిణీ చేస్తున్నారు. ఎన్నికల ముందు పార్థసారథి..నేను మాట్లాడుకున్నాం. అమ్మ ఒడి అంటున్నారు.. ఎలా సాధ్యమని మాట్లాడుకున్నాం. అంటే మేం జగన్ కంటే ముందే రాజకీయాల్లోకి వచ్చినా మా ఆలోచనలు అక్కడే ఉండిపోయాయి.

ఎవరితో గేమ్స్..జగన్‌మోహన్‌రెడ్డితో గేమ్స్ ఆడటమా? ..వైయస్ జగన్ పేదల పట్ల గుండె నిండ వైయస్ రాజశేఖరరెడ్డి ఇచ్చిన ధైర్యంతో ఇచ్చిన మాట కోసం మాట తప్పకుండా అమలు చేస్తున్నారు. ఇవాళ వాలంటీర్లకు ఇచ్చే రూ.125 కోట్లు గౌరవ వేతనం ఇస్తున్నారు. మేం చదువుకునే సమయంలో మాట్లాడుకునే వాళ్లం. పార్థసారథి, నేను ఇద్దరం కాపీ కొట్టి మా నియోజకవర్గంలో అమలు చేసేవాళ్లం. కానీ ఇవాళ వైయస్ జగన్ అమలు చేసే కార్యక్రమాలు ఇతర రాష్ట్రాలు కాపీ కొడుతున్నాయి.నేను ఇంజినీరింగ్ చేరితే..సారథి కూడా ఇంజినీరింగ్‌లో చేరారు. మా నాన్న ఇచ్చే డబ్బులు ప్యాకెట్ మనీకి సరిపోయేది కాదు. డబ్బులు సరిపోవడం లేదని మా నాన్నకు ఉత్తరాలు రాసేవాళ్లం. వైయస్ జగన్ వాలంటీర్లను నియమించే సమయంలో సేవా దృక్పథం ఉన్న వారు ఈ వ్యవస్థలోకి రావాలని చెప్పారు. మంచి ఉద్యోగం వస్తే వెళ్లిపోవచ్చు అని కూడా చెప్పారు. మాలాంటి వాళ్లను రావద్దని కూడా చెప్పాడు.

మాట తప్పకుండా ప్రజలకు సీఎం వైయస్ జగన్ సేవ చేస్తున్నారు. తిరుపతిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న సమయంలో ఒకాయన నన్ను కలిశారు. సార్ నాకు పింఛన్ వస్తోంది. ఇప్పుడు ఆగింది..నేను ఎవరిని అడగాలి అన్నారు. నేను వెంటనే అడ్మిన్‌కు ఫోన్ చేశాను. ఎందుకు పింఛన్ ఆగిందని అడిగాను. ఆ తరువాత ఆ పెద్దాయనను మీ కార్పొరేటర్ ఎవరని అడిగితే గుర్తు లేదన్నారు. మీ వాలంటీర్ ఎవరంటే..వెంటనే పేరు చెప్పారు. పేదవాడికి అడ్మిన్ పేరు తెలియదు. ఎందుకు పథకం ఆగిందో తెలియదు. పౌరుడికి వాలంటీర్ పేరు తెలుసు. వెంటనే వాలంటీర్‌ను అడిగితే..సార్..ఆయన పేదోడే కానీ..1700 చదరపు అడుగుల ఇళ్లు ఉంది కాబట్టి పింఛన్ రావడం లేదని వాలంటీర్ చెప్పాడు. వైయస్ జగన్ వాలంటీర్లను నమ్ముకుంటే..ఆయన నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా పని చేస్తున్నారు. ఎమ్మెల్యే, కార్పొరేటర్ పేరు తెలియదేమో కానీ,,వాలంటీర్ పేరు చెప్పని ఇళ్లు లేదని గర్వంగా చెప్పగలను. ఇవాళ సీఎం నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా పని చేస్తున్నందుకు మనస్ఫూర్తిగా శుభాభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి పేర్ని నాని పేర్కొన్నారు.

### దేశం యావత్తూ ఏపీ వైపు: పార్థసారథి

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ, ప్రజలకు మేలు చేసేందుకు సీఎం జగన్ నిరంతరం శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని బంగారు భవిష్యత్ వైపునకు సీఎం జగన్ నడిపిస్తున్నారన్నారు. దేశంలో ఎంతో మంది నేతలు వలంటీర్ల వ్యవస్థను మెచ్చుకున్నారని.. ప్రధాని మోదీ కూడా వాలంటీర్ల వ్యవస్థను ప్రశంసించారని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఇంటింటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి.. దేశం యావత్తూ ఏపీ వైపు చూస్తోందన్నారు.

"ప్రజాసమస్యలకు గ్రామాలే వేదికలుగా మారాయి. దళారీ చేతుల్లో బందీలు కాకుండా



సమస్యలు పరిష్కారమవుతున్నాయి. అవినీతి లేని పారదర్శక పాలన రాష్ట్రంలో సాగుతోంది. సీఎం జగన్ పాలనలో ప్రతి పేదవారికి ఒక భరోసా దొరికింది. గాంధీజీ కలలుకన్న గ్రామ స్వరాజ్యం

gswsvolunteer.apcfss.in

సాకారమైందని" ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు.




# పెనుమాకలో రైతుల నిరసన దీక్ష

**రాజధాని వార్తలు, అమరావతి:** తాడేపల్లి మండలం పెనుమాక గ్రామములో అమరావతి రాజధాని పెనుమాక ఐకాస ఆధ్వర్యంలో అమరావతి రైతుల నిరసన దీక్ష 483 వ రోజు మంగళవారం నిర్వహించారు.

మూడు రాజధానుల కు వ్యతిరేకంగా, ఒకే రాజధాని అమరావతి అని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించాలని,పెనుమాక గ్రామ బొడ్డురాయి సెంటర్ వద్ద నినాదించారు.

ఈ నిరసన కార్యక్రమంలో రైతులు,గుంటక సాంబిరెడ్డి,ముప్పేర సదాశివరావు, మన్నవ సాంబశివరావు,ముప్పేర సుబ్బారావు,మన్నవ వెంకటేస్వరరావు,ముప్పేర మాణిక్యాలరావు, ఉయ్యూరు శ్రీనుబాబు, ముప్పేర సాంబశివరావు, చప్పిడి వెంకటేస్వరరావు, పఠాన్ జానీ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# 25న వైఎస్సార్ జిల్లాకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్

- **ఇనగలూరులో సీఎం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎంపీ, కలెక్టర్, ఓఎస్డీ తదితరులు**
- **ఎరుకుల నాంచారమ్మ దేవరకు హాజరుకానున్న సీఎం**

తొండూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 25వ తేదీన వైఎస్సార్ జిల్లాకు రానున్నారు. తొండూరు మండలం ఇనగలూరులో జరిగే ఎరుకుల నాంచారమ్మ దేవర (జాతర)కు హాజరవుతారు. ఈ నేపథ్యంలో కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, కలెక్టర్ హరికిరణ్ సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సోమవారం (12/04)సమీక్షించారు. గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, హెల్త్ సెంటర్, పలు అభివృద్ధి పనులకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శంకుస్థాపనలు చేస్తారని ఈ సందర్భంగా వారిద్దరూ తెలిపారు.

దేవరకు సంబంధించి సీఎం షెడ్యూల్‌పై ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డితో కలెక్టర్, ఎంపీ చర్చించారు. 136 ఏళ్ల తర్వాత జరుగుతున్న దేవరకు సీఎం రానుండటంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయనున్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి దేవిరెడ్డి శివశంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విజృంభిస్తున్న కరోనా

**-ఆందోళన లో గ్రామస్థులు**
**-లాక్ డౌన్ కై వాంచ**

రేవేంద్రపాడు: దుగ్గిరాల మండలంలోని రేవేంద్రపాడు గ్రామంలో కరోనా పాజిటివ్ కేసులు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. ఆదివారం(11/04) కు 11మంది కరోనా బాధితులు క్వారెంటేన్ లో చికిత్స పొందుతున్నట్టు సమాచారం. కేసులు పెరుగుతుండటం తో పలువురు గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. కొందరైతే జాగ్రత్తలు పాటించకుండా విచ్చలవిడిగా రోడ్లు పై తిరుగుతున్నారు. ముఖానికి మాస్క్ లు ధరించటం, శానిటైజర్లు వినియోగం, సామాజిక దూరం పాటించడం వంటి సూచనలు పాటించండంలేదు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, గ్రామ సెంటర్లలో చికెన్, మటన్ , చేపలు విక్రయాలు పెరిగి పోయాయి. గ్రామంలో మద్యం దుకాణం మరింత ప్రమాదబరితంగా మారింది. సంబంధిత అధికారులు ఇప్పటికైనా గ్రామంలో కరోనా పాజిటివ్ కేసులు పరిశీలించి అవసరమైతే కొద్ది రోజులు లాక్ డౌన్ అమలుచేయిస్తే కేసుల పెరుగుదలను నియంత్రించవచ్చని పలువురు గ్రామస్థులు అభిప్రాయపడుతున్నారు

# కోవిడ్ టెస్ట్ చేయండి సారూ ?!

- **ప్రభుత్వాసుపత్రి చుట్టూ బాధితుల ప్రదక్షిణలు**
- **టెస్ట్ కిట్లు లేవని త్రిప్పి పంపుతున్న వైద్యులు**
- **టెస్టుల కోసం ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్న ప్రజలు**

**రాజధాని వార్తలు, మంగళగిరి:** కోవిడ్ లక్షణాలున్న వారు ఖచ్చితంగా కోవిడ్ టెస్ట్ చేయించుకోండి.అంటూ సూచనలిచ్చే ప్రభుత్వం టెస్ట్‌ల నిర్వహణలో విఫలం అవుతున్నట్లు తెలుస్తోంది. సాధ్యమైనన్నీ ఎక్కువ పరీక్షలు జరిపి తద్వారా పాజిటీవ్ వచ్చిన వారిని గుర్తించి కరోనా కట్టడి చేయాలని భావించిన అధికారులు గతంలో మంగళగిరి లో రోజూ 100 కోవిడ్ పరీక్షలు నిర్వహించే వారు. ఉచితంగా ఆర్టీపీసీఆర్ యాంటీజెన్ టెస్టులు విస్తృతంగా జరిపేవారు.వార్డుల్లో ప్రత్యేక క్యాంప్ లు పెట్టి మరి కోవిడ్ పరీక్షలు నిర్వహించి వైరస్ ను అదుపు చేయగలిగారు.సెకండ్ వేవ్ ప్రారంభం అయిన తరువాత పాజిటీవ్ కేసులు మళ్ళీ పెరిగిపోతూ పరిస్థితి మొదటికొచ్చింది. దీనితో దగ్గు,జలుబు,ఆయాసం,జ్వరం వంటి లక్షణాలున్న వారు స్వచ్ఛంధంగా కోవిడ్ టెస్ట్ చేయించుకునేందుకు ముందుకొస్తున్నారు.అయితే ప్రభు త్వాస్పత్రితో పాటు కుప్పరావు కాలనీ పిహెచ్ సి లో కొద్ది రోజులుగా టెస్టుల నిర్వహణ నిలిపి వేశారు.గుంటూరు నుంచి కిట్లు వస్తే టెస్టులు చేస్తామని అవి ఎప్పుడు వస్తాయో తెలియదని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు త్రిప్పి పంపుతుండటంతో ప్రజలు ప్రైవేట్ ఆసుపత్రుల బాట పడుతున్నారు. సమీపంలోని ఎన్నారై ఆసుపత్రిలో ఆర్టీపీసీఆర్ టెస్టు కు రూ.900 ధర నిర్ణయించి వసూలు చేస్తున్నారు. కొందరైతే తాడేపల్లి వెళ్లి పరిక్ష చేయించుకుంటున్నారు.కోవిడ్ విజృంభిస్తున్న నేపధ్యంలో నియోజకవర్గ కేంద్రమైన మంగళగిరి లో కోవిడ్ టెస్టులు ప్రతీ రోజూ నిర్వహించాలి.అప్పుడే వైరస్ ను అదుపు చేసేందుకు అవకాశం ఉంటుంది అనటంలో సందేహం లేదు.

Reachout to 1 Lakh readers via Rajadhani Vartalu
Call us: 9440662699
RAJADHANIVARTALU.COM

# విఐటీ–ఏపి –ఐఐసిటీల అవగాహన ఒప్పందం

● సీఎస్ఐఆర్, ఐఐసీటీల మధ్య పరిశోధన ఒప్పందం

**రాజధాని వార్తలు, అమరావతి:** అమరావతి: స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్(ఎస్ఏఎస్), వీఐటీ–ఏపీ విశ్వవిద్యాలయం, సీఎస్ఐఆర్–ఐఐసీటీల మధ్య విద్య, పరిశోధనా రంగాలలో అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లోని ఐఐసీటీలో జరిగింది. ఈ ఒప్పందం కుదుర్చుకున్న తరువాత వీఐటీ–ఏపీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి.కోటారెడ్డి మాట్లాడుతూ.. అధ్యాపకులకు, విద్యార్థులకు సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో పరిశోధనలు చేయడానికి ఈ సహకారం ఉ పయోగపడుతుందని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు పరస్పరం ఆసక్తి ఉన్న రంగాలలో నిధుల కోసం ప్రాజెక్ట్ ప్రతిపాదనలను వివిధ ఏజెన్సీలకు పంపవచ్చని పేర్కొన్నారు. దీంతో నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లు(ఎఫ్‌డిపిలు), జాతీయ, అంతర్జాతీయ సమావేశాలు, సెమినార్లు, సింపోజియం, వర్క్‌షాప్‌లు ద్వారా సమాజ శ్రేయస్సుకు ఉ పయోగపడే పరిశోధనలు చేయవచ్చని తెలిపారు.

సీఎస్ఐఆర్–ఐఐసీటీ డైరెక్టర్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. వీఐటీ–ఏపీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం ద్వారా కార్యక్రమాలకు దరఖాస్తు చేసుకొనుటకు



ఆసక్తి ఉన్న యువతీ యువకులు పరిశోధనలో రంగంలో ఎదగడానికి ఎంఎస్సీ, పీహెచ్‌డీ కోర్సుల ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దీని ద్వారా విద్యార్థుల ప్రాజెక్ట్, పరిశోధన, ఇంటర్న్‌షిప్, సిఓ–ఓపీ, సీనియర్ డిజైన్ ప్రాజెక్టులకు సహకారం అందించటం జరుగుతుందని చెప్పారు. ఐఐసీటీ సహకారంతో అందించే కోర్సులపై గెస్ట్ లెక్చర్లు, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థుల ఎక్స్ఛేంజి ప్రోగ్రాంలు, ప్రాజెక్టులకు పూర్తి సహకారంతో పాటు ద్వైపాక్షిక సహాయపడుతుందని తెలియజేశారు. వీఐటీ–ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ సి.ఎల్.వి. శివ కుమార్, ఐఐసీటీ చీఫ్ సైంటిస్ట్ డాక్టర్ ఎన్.వి. సత్యనారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

vitap.ac.in

## శ్రీనివాసరావు పిలుపు మేరకు...

**రాజధాని వార్తలు, మంగళగిరి:** నిన్న సాయంత్రం మంగళగిరి నియోజకవర్గం తాడేపల్లి పట్టణం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పరిధిలో ఉన్న అమరా రెడ్డి కాలనీ ప్రజలకు సెంటు భూమి ఇస్తామని పేపర్ స్టేట్మెంట్ ఇవ్వడం జరిగింది. దీనికి అమరా రెడ్డి కాలనీ ప్రజలు భయభ్రాంతులకు గురై, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు ని సంప్రదించడం జరిగింది. మంగళగిరి నియోజకవర్గ నాయకులు అమరా రెడ్డి కాలనీ కి వెళ్లి వారి యొక్క సమస్యని తెలుసుకొని జనసేన పార్టీ తరఫున రెండు సెంట్లు భూమిలో వసతి గృహాలు కట్టించిన తరువాత ప్రజలని ఖాళీ చేయించాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో తాడేపల్లి మండల అధ్యక్షులు దాసర శివ నాగేంద్ర, తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు సామల నాగేశ్వరరావు, తాడేపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి సింగంశెట్టి శ్రీనివాసరావు, మంగళగిరి పట్టణ ప్రచార కార్యదర్శి నందం మోహన్ రావు, తాడేపల్లి పట్టణ కమిటీ సభ్యులు పసుపులేటి గోపాల్ రావు, తాడేపల్లి పట్టణ జనసైనికుడు బొడ్డు మధుసూదన్ రావు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.






**రాజధాని వార్తలు, అమరావతి:** తిరుపతి లో నారా లోకేష్ తో గుంటూరు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహన కార్యదర్శి చావలి ఉల్లయ్య ,మంగళగిరి టి.డి.పి.రురల్ అధ్యక్షులు, తోట పార్థసారధి, దొప్పలపూడి జ్యోతిబాసు, పఠాన్ జానీ ఖాన్, యలమంచిలి పద్మజ, అబ్దుల్ కరీం,దుపాటి శ్రీనివాసరావు తదితరులు

## విధుల నుంచి గంట ముందుగా ఇంటికి...

అమరావతి: రంజాన్ సందర్భంగా ముస్లిం ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. విధుల నుంచి గంట ముందుగా ఇంటికి వెళ్లేందుకు అనుమతి ఇచ్చింది. ఏప్రిల్ 14 నుంచి మే 13 వరకు గంట ముందుగా ఇంటికి వెళ్లే అవకాశం కల్పించింది. రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా వెసులుబాటు కల్పించిన ప్రభుత్వం.. కోవిడ్ నిబంధనలతో రంజాన్ వేడుకలు నిర్వహించుకోవాలని సూచించింది.

Reachout to 1Lakh readers via Rajadhani Vartalu
Call us : 9440662699

## బార్ అసోషియేషన్ అధ్యక్షులు-ఎన్నికైన కూరపాటి బాబు-సన్మాన కార్యక్రమం



**రాజధాని వార్తలు,** మంగళగిరి బార్ అసోషియేషన్ అధ్యక్షులు గా ఎన్నికైన కూరపాటి బాబు అంబేద్కర్ మంగళగిరి మహమ్మద్ ఇబ్రహీం ఆఫీసు లో శాలువా , పూలమాల తో సత్కరించి అభినందించారు, ఈ సన్మాన కార్యక్రమం లో మహమ్మద్ ఇబ్రహీం, నూతక్కి ఏడుకొండలు,పఠాన్ ఖాసీం ఖాన్,దొప్పలపూడి జ్యోతిబాసు, పఠాన్ జానీ ఖాన్,వెలగపాటి విలియం,పోలుముట్ల ప్రేమకుమార్, బెజ్జం రామకృష్ణారావు పాల్గొన్నారు.



**రాజధాని వార్తలు:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటగిరి నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వార్డు సభ్యులు, నాయకులతో చర్చిస్తున్న రాష్ట్ర ఉ పముఖ్యమంత్రి యస్.బి.అంజాద్ బాషా, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డి వెంకటగిరి ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి

## జగనన్న విద్యా దీవెన – స్పందించి చర్యలు తీసుకున్న ప్రభుత్వం

**రాజధాని వార్తలు, అమరావతి:** ఇటీవల 2019–2020 విద్యా సంవత్సరంలో జె వి డి-JVD జగనన్న విద్యా దీవెన ఫీస్ రీయింబర్స్ పడకపోవటంతో , రాజధాని వార్తలు ఎడిటర్ ఈ విషయాన్ని రాష్ట్ర విద్యాశాఖ, సాంఘిక సంక్షేమశాఖ, మైనార్టీ శాఖ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.అలాగే గుంటూరు లో దాదాపు 82 విద్యార్థులకు ఫీజుల రీయింబర్స్‌మెంట్ పడలేదని మున్సిపల్ అధికారులకు కూడా తెలపటం జరిగింది. ఇదే విషయాన్ని సీఎంవో లో, సంభందిత మంత్రి వర్యులకు, గౌరవ సలహాదారుల కు కూడా తెలపటం జరిగింది. సమయాభావం వల్ల, ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యాలు ఒత్తిడి తీసుకురావడంతో పిల్– ప్రజా ప్రయోజన వ్యాజ్యం రాష్ట్ర హైకోర్టులో ఏప్రిల్ 8,2021 న వేయటం జరిగింది. (హై కోర్ట్ న్యాయవాది ప్రసాద్ బాబు) అధికారులు స్పందించి ఏప్రిల్ 9 వ తారీఖున జె వి డి వెబ్ సైట్ ను ఓపెన్ చేసి పెండింగ్ విద్యార్థులకు అప్రూవ్ చేసారు. గుంటూరులో ఉన్న విద్యార్థులు అందరికీ (82) అప్రూవ్ చేసినట్లు తెలిసింది.

అలానే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న విద్యార్థులు అందరికీ కూడా ఇవే అప్రూవ్ చేసరేమో!?(దాదాపు 5000 విద్యార్థులందరికీ) ఒకవేళ మీ ఇంజనీరింగ్ జె వి డి ఫీస్ రీయింబర్స్ మెంట్ పడకపోతే వెంటనే మీ సచివాలయం విద్యా అసిస్టెంట్ కలిసి జె వి డి పెండింగ్‌లో ఉంటే అప్రూవ్ చేయించుకోండి(2020). దీని గురించి సందేహం ఉంటె తప్ప కుండా నాకు ఫోన్ చేయొచ్చు, 9440662699

దీనికి ఎంతగానో సహకరించిన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ జగన్ మోహన్ రెడ్డి గారికి ఇంజనీరింగ్ విద్యార్థులు కృతజ్ఞతలు తెలుపు తున్నారు.

https://m.facebook.com/story.php?story_fbid=2842906776038061&id=100009562996456

navasakam.ap.gov.in




## గుడ్ న్యూస్ చెప్పిన యాంకర్ సమీరా.. ఆ ఫోటోతో అలా..



యంకర్‌గా, నటిగా తెలుగు బుల్లితెరను అలరించిన సమీరా షరీఫ్ తాజాగా ఓ గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలోనే తాను ఓ బిడ్డకు తల్లి కాబోతున్నానని ప్రకటించింది. సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్‌గా ఉండే ఈ యాంకరమ్మ.. తన ప్రెగ్నెన్సీ విషయాన్ని అభిమానులలో చాలా డిఫరెంట్‌గా పంచుకుంది. సమీరాతో పాటు ఆమె భర్త అన్వర్ ఒకే కలర్ టీషర్ట్ ధరించి, దానిపై 'ఈ విషయం మీతో పంచుకోవడం చాలా ఆనందంగా ఉంది.. త్వరలో మాకు ఓ బేబీ రాబోతుంది" అని రాసుకొచ్చారు. ఈ ఫోటోని సమీరా తన ఇన్‌స్ట్రాగ్రామ్ అకౌంట్‌లో పోస్ట్ చేసింది. ప్రస్తుతంఈ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ దంపతులకు నెటిజన్లు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

కాగా, 2006 లో ఆడపిల్ల అనే సీరియల్ తో కెరీర్ ప్రారంభించిన సమీరా బుల్లితెర నటుడు ప్రభాకర్ తో ఎన్నో సీరియల్స్ లో నటించింది. ముద్దుబిడ్డ, అభిషేకం, భార్యామణి, మూడు ముళ్ల బంధం వంటి ఎన్నో సీరియల్స్ లో ఆమె నటించింది. ఆ తర్వాత నాగబాబు జడ్జీగా వ్యవహరించిన 'అదిరింది' షోకి కొద్ది రోజులుపాటు యాంకర్‌గా చేసింది.ఈ తర్వాత ఈ యంకరమ్మ బుల్లితెరకు దూరమైంది.






తిరుపతి పార్లమెంటుకు జరుగుతున్న ఉపఎన్నికల్లో, సర్వేపల్లి నియోజకవర్గం మనుబోలు మండలానికి ఎన్నికల ఇంచార్జులుగా వ్యవహరిస్తున్న కర్నూలు మేయర్ బి.వై రామయ్య, శ్రీశైలం శాసనసభ్యులు శిల్పా చక్రపాణి రెడ్డి మండల ముఖ్య నాయకులతో సమావేశ మైన దృశ్యం



నెల్లూరు నగరంలోని మంత్రి అనిల్ కుమార్ యాదవ్ స్వగృహంలో, తిరుపతి పార్లమెంటుకు జరుగుతున్న ఉపఎన్నికల గురించి చర్చిస్తున్న కర్నూలు మేయర్ బి.వై రామయ్య, ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యేలు శిల్పా చక్రపాణి రెడ్డి, గంగుల నాని, శిల్పా రవిచక్రపాణి రెడ్డి లు సమావేశ మైన దృశ్యం










To reach 1 lakh users call us at 9440662699

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., D.No : 5-625, Vadlapudi road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur District, Andhra Pradesh; Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur dist, Andhra Pradesh-522237; Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015 / 66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699,Email: rajadhanivartalu@gmail.com